


3

## 33 వేల అద్దెను రూ.55 వేలకు పెంచాలి


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శుక్రవారం 17-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8






# చివరి బిల్లు అందేదెన్నడో..?

నల్గొండ, జులై 16 : పేదల సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో యంత్రాంగం కూడా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. వేగంగా ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసే దిశగా క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నారు. కానీ ఇందిరమ్మ ఇళ్ల బిల్లులకు లబ్ధిదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. అప్పులు చేసి ముందస్తుగా డబ్బులు చెల్లిస్తూ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నా చివరి దశ బిల్లు రాకపోవడంతో లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ప్రభుత్వం ఐదు లక్షలు చెల్లిస్తున్నా మరో ఐదు లక్షల వరకు లబ్ధిదారులు సమకూర్చుకొని సొంతింటి ఆశలను నెరవేర్చుకుంటున్నారు. ఆర్థిక భారమైన ఇంటి నిర్మాణం చేపట్టి పూర్తిచేసుకొని గృహప్రవేశాలు చేసిన లబ్ధిదారులకు చివరి దశ బిల్లు రాకపోవడంతో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలతోపాటు గ్రామాల్లో ఇందిరమ్మ బిల్లు చెల్లింపులో జాప్యంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మట్టపల్లి క్షేత్ర అభివృద్ధికి రూ.13 కోట్లు

-మంత్రి ఉత్తమ్ చొరవతో దేవాలయ అభివృద్ధికి పెద్ద పీట

-మట్టపల్లి క్షేత్రాన్ని రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా చేయడమే లక్ష్యం

-నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

5 లో..



హైదరాబాద్, జూలై 16 (ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గం లోని మఠంపల్లి మండలం మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పరిసరాల్లో పర్యాటక అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం రూ.13 కోట్ల పరిపాలనా అనుమతి...

## సొంత గడ్డపై ఆఖరి పీర్ల పండుగ

- కన్నీళ్లు దాచుకుంటూ... జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ
- ముంపు గ్రామమైన చర్లగూడెంలో ఘనంగా మొహర్రం వేడుకలు
- వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన గ్రామస్తులు

3

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**నాంపల్లి, జులై,16(ప్రజా జ్యోతి):**
మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో నాంపల్లి మండలంలో వివిధ గ్రామాల లబ్దిదారులకు13,61,500 రూపాయల 42 సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం నాంపల్లిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, మండల కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజు సంజీవరెడ్డి, స్థానిక పట్టణ ఉప సర్పంచ్ పానగంటి నిర్మల వెంకటయ్య గౌడ్,సుంకిశాల,ముష్టిపల్లి,రాందాస్‌తండా, పసునూరు,చల్లవానికుంట, గానుగుపల్లి, సర్పంచులు, మాజీ సర్పంచ్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు నేతల కొండలు యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్, మహిళా నాయకులు బిరుదోజు యాదమ్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు గాదపాక నాగరాజు, కామిశెట్టి నాగరాజు, యాదయ్య, శ్రీను, చత్రపతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో స్వీపర్ పోస్ట్ కు దరఖాస్తుల స్వీకరణ



**నాంపల్లి, జులై ,16(ప్రజా జ్యోతి):**
మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో స్వీపర్ -1 పోస్టు భర్తీ చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని మండల విద్యాధికారి అజయ్ కుమార్ తెలిపారు. దరఖాస్తుదారులు ఏడవ తరగతి చదువుకునీ ఉండాలన్నారు. ఈ పోస్టు తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయడం జరుగుతుందని, ఆసక్తి కలిగిన వారు జూలై 17 నుండి జూలై 19న సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులను నాంపల్లి కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల పాఠశాలలోని ప్రత్యేక అధికారికి సమర్పించాలని మండల విద్యాధికారి సూచించారు. అలాగే తగిన అర్హతను బట్టి భర్తీ చేయడం జరుగుతుందని అన్నారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవాలని కోరనైనది.

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

## -ఎస్ఐ తేజస్విని



**నడిగూడెం , జులై 16, ప్రజా జ్యోతి:**
యువత విద్యార్థుల బంగారు భవిష్యత్తును చిదిమేస్తున్న మాదకద్రవ్యాల మహమ్మారికి దూరంగా ఉండాలని ఎస్సై తేజస్విని అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు నడిగూడెం పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ తేజస్విని మాట్లాడుతూ మత్తు పదార్థాల (డ్రగ్స్) వాడకం వల్ల కలిగే నష్టాలు, దుష్ప్రభావాలు మరియు వాటి తీవ్ర పరిణామాల గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. డ్రగ్స్ మహమ్మారి యువత భవిష్యత్తును ఎలా నాశనం చేస్తుందో ఉదాహరణలతో చెప్పారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో ఉంటూ, చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. డ్రగ్స్ రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణ, ఉపాధ్యాయులు, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బందితోపాటు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలతో రైతులు ఆర్థికంగా ఎదగాలి- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

## -పాలి హౌస్‌లో చామంతి సాగు పరిశీలన.. రైతుతో ముచ్చటించిన కలెక్టర్



**తుంగతుర్తి, జులై 16,(ప్రజా జ్యోతి):**
ఉద్యాన పంటలతో రైతులు ఆర్థికంగా ఎదగాలనీ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మండల పరిధిలోని వెంపటి గ్రామ రెవిన్యూ శివారులోని రాజ్ నాయక్ తండా సర్పంచ్ భిచ్చు నాయక్ పాలి హౌస్‌లో సాగు చేస్తున్న చామంతి పూల తోటను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ గురువారం సందర్శించారు. పాలి హౌస్‌లో చేపట్టిన పూల సాగు విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, పంట నిర్వహణ, దిగుబడి, మార్కెటింగ్ అవకాశాలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై భిచ్చు నాయక్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.ఉద్యానవన పంటల సాగు ద్వారా రైతులు అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నాణ్యమైన సాగు చేపట్టాలని, ఉద్యాన శాఖ అధికారులు రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య, తుంగతుర్తి తహసీల్దార్ దయానంద్, తిరుమలగిరి ఎంపీవో భీమ్ సింగ్, పంచాయతీ కార్యదర్శి బాబూలాల్, తుంగతుర్తి డివిజన్ ప్రాంతీయ ఉద్యాన అధికారిణి ప్రమిత, విస్తరణ అధికారి ప్రభాకర్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## జాన్ పహాడ్ సైదన్న సన్నిధిలో అక్రమలపై

# నేడు అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం



**పాలకవీడు, జులై 16(ప్రజా జ్యోతి ):**
సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్ పహాడ్ దర్గా వద్ద జరుగుతున్న అక్రమ వసూళ్లు, దౌర్జన్యాలు, దళారుల దోపిడి, భక్తులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ గురువారం రోజు జాన్ పహాడ్ దర్గా ప్రాంగణంలో అఖిల పక్ష ఆధ్వర్యంలో, జాన్ పహాడ్ దర్గా గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ రాజు రాథోడ్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద దర్గా 400 సంవత్సరాలు చరిత్ర కలిగిన పవిత్రమైన దర్గా దైవభక్తితో వచ్చే భక్తుల దగ్గర పెద్ద ఎత్తున అక్రమ వసూళ్లు, దళారుల దోపిడీ రోజురోజుకు పెరిగి పోతోందని,ఈ సమస్య మీద దర్గా ఇన్స్పెక్టర్ నుండి జిల్లా కలెక్టర్ వరకు, వక్ఫ్ బోర్డు సీఈవో చైర్మన్ కి రాతపూర్వకంగా పత్రాలు ఇచ్చిన ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమైన విషయమని, అధికారికంగా టెండర్ ప్రక్రియతో, రేట్ల పట్టికను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పాల్గొన్న పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ దర్గా వద్ద జరుగుతున్న అక్రమ వసూళ్లు, భక్తుల పట్ల అనుచిత ప్రవర్తన ఆపక పోతే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని ఉద్యమిస్తామని, దౌర్జన్యాలు వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకమైన వ్యవస్థను ఏర్పాటు చేసి, అధికారిక రేట్ల పట్టికను ప్రదర్శించాలని, దర్గా వద్ద జరుగుతున్న అక్రమాలపై సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారుల పేరు, ఫోన్ నంబర్ తో బోర్డు (సమాచార అధికారుల బోర్డు)ఫిర్యాదుల బాక్స్ఏర్పాటు భక్తుల సౌకర్యాల కల్పనలో లోపం లేకుండా చుడాలని సమావేశం ఏకగ్రీవంగా కోరింది.ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు, ప్రజా సంఘా నాయకులు ఏఐబిఎస్ఎస్ నరి నాయక్, మాజీ ఎంపీటీసీ రామారావు, గిరిజన శక్తి మధు నాయక్, కార్మిక జిల్లా అధ్యక్షుడు శేషగిరి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాపోలు నవీన్, అశోక్ నాయక్, రమేష్ నాయక్, పెరుమాళ్ళ సతీష్, మైబెల్లి మరియు సుబ్బు, లక్ష్మీ నారాయణ, మోతీలాల్, భార్గవ్ చారి, ప్రకాష్, బాలు నాయక్ స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపోయారు.

# పాఠశాల అభివృద్ధికి చేయూతనందించిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు





**.మోతె, జూలై 16 (ప్రజా జ్యోతి):**
మోతె మండల పరిధిలోని రాఘవపురం ఎంపీపీఎస్ పాఠశాల అభివృద్ధి కోసం అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు రూ.90 వేల రూపాయలు చేయూతన అందించారు అంతే కాకుండా ప్రధానోపాధ్యాయురాలు ఎం. మంజుల 40 వేల రూపాయలతో కలిపి మొత్తం రూ.1.30 లక్షల వ్యయంతో తాగునీటి ఫిల్టర్, తరగతి గదులకు పెయింటింగ్, విద్యార్థుల అభ్యసనానికి ఉపయోగపడే విద్యా చిత్రాలు, లెర్నింగ్ మెటీరియల్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి కే. గోపాల్ రావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శోభ, గ్రామ సర్పంచ్ ఎం. మంజుల, గ్రామపంచాయతీ కార్యదర్శి రేణుక, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఉగ్గు కృష్ణమ్మతో పాటు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరంలో 18 మంది కొత్త విద్యార్థులు చేరడంతో పాఠశాల విద్యార్థుల సంఖ్య 38కు చేరిందని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులకు, గ్రామ సర్పంచ్‌కు, గ్రామ పెద్దలకు మరియు తల్లిదండ్రులకు పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నాగారం గ్రామపంచాయతీ సందర్శించిన ఎంపీడీవో



నాగారం జూలై 16 ప్రజా జ్యోతిః
నాగారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ రికార్డులను గురువారం ఎంపీడీఓ అంజి రెడ్డి పరిశీలించారు.అనంతరం పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రత పట్ల అందరికీ అవగాహన కల్పించాలని అన్నారు.మొక్కలను నాటిన తర్వాత వాటికి రక్షణగా ట్రీ గార్డులను ఏర్పాటు చేయాలని అన్నారు.తరువాత గ్రామంలో గల గ్రెనేజ చివర ఇంకుడు గుంతలను నిర్మించాలని అన్నారు.ఈ సందర్భంగా ఆయన వెంట ఉపసర్పంచ్ వంగూరి అంజి యాదవ్,కార్యదర్శి బీమ్ జా కారోబార్ చిప్పలపల్లి మల్లయ్య పాల్గొన్నారు.

## సేవా స్ఫూర్తితో ఘనంగా శివప్రసాద్ జన్మదిన వేడుకలు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 16 (ప్రజాజ్యోతి):యువ నాయకులు దిండుగల్ల శివప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని సూర్యాపేట పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఏడవ వార్డు యువ నాయకులు మామిడి శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్‌లో రోగులకు బ్రెడ్ పంపిణీ చేసి మానవతా దృక్పథాన్ని చాటారు. అనంతరం కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ సమీపంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పలువురు నిరుపేదలు, ప్రయాణికులు,అవసరమైన వారికి భోజనం అందించారు. రాత్రి స్థానిక వార్డు ప్రజల మధ్య భారీ కేకు కట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జన్మదిన వేడుకలను ఆడంబరంగా కాకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు సేవ చేయడమే నిజమైన వేడుక అని పేర్కొన్నారు.నాయకుడి సేవాభావం, ప్రజల పట్ల అంకితభావాన్ని కొనియాడుతూ ఆయన మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో వార్డు యువ నాయకులు వీరమల్ల రవి చరణ్ గౌడ్, బంధా కిరణ్,బోడ వినోద్,సందీప్,కోల మహేష్,బొజ్జ ఉపేందర్,పోలేటి పవన్, బన్నీ,బంధా సాయి, తండు బన్నీ, మహేష్, అభిమానులు, మిత్రులు, స్థానిక నాయకులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చేనేత డైరెక్టర్ గోవిందయ్య కలిసిన రఘుపతి



నార్కట్ పల్లి, జూలై 16 ( ప్రజా జ్యోతి ): మండల కేంద్రంలోని బ్రాహ్మణవెల్లంల చేనేత సహకార సంఘం అధ్యక్షులు మరియు కార్యవర్గం నల్లగొండ జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గోవిందయ్య ని గురువారం చేనేత సహకార సంఘంబ్రాహ్మణవెల్లంలఅధ్యక్షుడు రుపల్లిరఘుపతిమర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. సంఘం యొక్క అభివృద్ధి మరియు పురోగతిపై ఆయన సానుకూలంగాస్పందించినందుకు హృదయపూర్వక ధన్య వాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి మిర్యాల నరసింహ, ఉపాధ్యక్షుడు ఈపూరు వెంకటేశ్వర్లు, సంఘం డైరెక్టర్లు జిల్లా రమేష్ మిర్యాల శ్రీనివాసు, రచ్చ వేణుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# 33 వేల అద్దెను రూ.55 వేలకు పెంచాలి

-పాత బకాయిల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి




సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 16(ప్రజాజ్యోతి):
డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి,అద్దె వాహనాల నెలవారీ అద్దె ను రూ.55 వేలకు పెంచాలని తెలంగాణ అద్దె వాహనాల యూనియన్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ పవన్ డిమాండ్ చేశారు.గురువారం రెండవ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట అద్దె వాహనాల యజమానులు,డ్రైవర్లతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,2017లో అప్పటి ఇంధన ధరలు,వాహనాల నిర్వహణ వ్యయాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం నెలవారీ అద్దె ను రూ.33 వేలకు నిర్ణయించిందని తెలిపారు.ప్రస్తుతం ఇంధన ధరలు,విడిభాగాల ధరలు,నిర్వహణ ఖర్చులు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో అద్దెను రూ.55 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో 15 నుంచి 18 నెలలుగా అద్దె వాహనాల బిల్లులు పెండింగ్ లో ఉండటంతో వాహన యజమానులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.బిల్లులు అందక బ్యాంకు ఈఎంఐలు చెల్లించలేకపోతున్నామని,వాహనాలకు ఇంధనం కూడా పోయించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రతి కలెక్టరేట్ లో డ్రైవర్ల కోసం ప్రత్యేక విశ్రాంతి గది (రెస్ట్‌రూమ్),వాహనాలకు పార్కింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు.ప్రస్తుతం ఎండ,వానల కారణంగా వాహనాలు దెబ్బతింటున్నాయని, డ్రైవర్లు కూడా కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.డ్రైవర్లకు ప్రత్యేక గది కేటాయించడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ వెంకన్న,ఉపాధ్యక్షులు తన్నీరు మహేష్,యూనియన్ సభ్యులు రహీం,సాయికుమార్,దోసపాటి అజయ్ గౌడ్,హరీష్,హుస్సేన్ నాయక్,సందీప్,జీవన్,కృష్ణ,సుమన్ నాయక్,సంతోష్, షరీఫ్,శ్రీకాంత్,సిద్ధార్థ్, మధు,హరీష్,నగేష్,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత గడ్డపై ఆఖరి పీర్ల పండుగ


**కన్నీళ్లు దాచుకుంటూ... జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ**

**ముంపు గ్రామమైన చర్లగూడెంలో ఘనంగా మొహర్రం వేడుకలు**

**వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన గ్రామస్తులు**



మర్రిగూడ, జూలై 16(ప్రజాజ్యోతి):
తమ సొంత గ్రామం రేపో మాపో నీట మునిగిపోతుందని తెలిసినా ఆ ఊరిపై ఉన్న మమకారం, ఇన్నాళ్ల బంధం వారిని మళ్లీ ఒక్కతాటిపైకి తెచ్చింది. డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా మర్రిగూడ మండలం శివన్నగూడ వద్ద నిర్మిస్తున్న చర్లగూడెం రిజర్వాయర్ ముంపు గ్రామంలో మొహర్రం వేడుకలను గ్రామస్తులు అత్యంత వైభవంగా, అంతే భావోద్వేగభరితంగా నిర్వహించుకున్నారు. **సెంటిమెంట్‌గా మారిన పండుగ**:ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగంగా సాగుతుండటంతో, వచ్చే ఏడాది నాటికి చర్లగూడెం గ్రామం పూర్తిగా ముంపునకు గురయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో, తమ ఊరిలో జరుపుకునే ఆఖరి పండుగ ఇదే కావచ్చుననే సెంటిమెంట్‌తో గ్రామస్తులంతా ఏకమయ్యారు. బతుకుదెరువు కోసం హైదరాబాద్,మాల్,మర్రిగూడ,భూపేష్ నగర్,తూర్క యంజాల్,మన్నెగూడ హైయత్ నగర్,బి.యన్ రెడ్డి,వట్టిపల్లి వంటి వివిధ ప్రాంతాల్లో జీవనోపాధి కోసం వెళ్లిన చర్లగూడెం ప్రజలు సైతం తమ పనులన్నీ పక్కనబెట్టి సొంత ఊరికి తరలివచ్చారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, ఒకరినొకరు పలకరించుకుంటూ ఆత్మీయంగా వేడుకలను జరుపుకున్నారు. **ఘనంగా సాంప్రదాయ పూజలు**:గ్రామంలోని పీర్ల కొట్టం వద్ద సాంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీర్లను ఊరేగిస్తూ గ్రామంలో కోలాహలం సృష్టించారు. హిందూ-ముస్లిం ఐక్యతకు ప్రతీకగా నిలిచే ఈ పండుగను కులమతాల కతీతంగా అందరూ కలిసి మెలిసి జరుపుకోవడం విశేషం. ఊరు విడిచి వెళ్లిపోతున్నామనే బాధ గుండెల్లో ఉన్నా, అందరూ కలిసి పండుగను ఘనంగా నిర్వహించడం స్థానికులను కన్నీళ్లకు గురిచేసింది.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి గ్రామానికి చెందిన పలువురు పెద్దలు, యువకులు ప్రత్యేక చొరవ తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో కొత్త ఎల్లయ్య,బండ నరసింహ,వల్లపు భాస్కర్,వల్లపు యాదయ్య,కొత్త రాములు,ఎరుకలి వెంకటయ్య,మాదగోని శీను,కడారి యాదయ్య,ఎరుకల యాదయ్య,ఇతర గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. భవిష్యత్తులో ఊరు లేకపోయినా,ఈ పీర్ల పండుగ జ్ఞాపకాలు తమ మధ్య ఉన్న బంధం ఎప్పటికీ గుండెల్లో పదిలంగా ఉంటాయని గ్రామస్థులు కన్నీటి పర్యంతమయ్యారు.



# సాంకేతికతతో జాగ్రత్త సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

**- కెజీబీవీ పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన సదస్సు- చౌటుప్పల్ డీఎస్పీ పి. మధుసూదన్‌రెడ్డి**



**చౌటుప్పల్, జూలై 16 (ప్రజాజ్యోతి):** మారుతున్న సాంకేతికతతో పాటు సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థినులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ డీఎస్పీ పి. మధుసూదన్‌రెడ్డి సూచించారు. చౌటుప్పల్ కేజీబీవీ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సీఐ జి. మన్మథ కుమార్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థినుల సాధికారతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ మధుసూదన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవరచుకోవాలన్నారు. సోషల్ మీడియాను కేవలం విజ్ఞానార్జనకు మాత్రమే వినియోగించాలని, గుర్తుతెలియని లింకులు క్లిక్ చేయవద్దని, ఓటీపీలను ఇతరులతో పంచుకోవద్దని హితవు పలికారు. రహదారి భద్రతా నియమాలు పాటిస్తూ, పెద్ద లక్ష్యాలతో చదువుపై దృష్టి సారించి బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం సీఐ జి. మన్మథ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థినులు చదువుతో పాటు సమాజంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులతో మాట్లాడేటప్పుడు, ఫోన్లలో వ్యక్తిగత వివరాలు పంచుకునేటప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని, పోలీసు శాఖ ఎల్లప్పుడూ విద్యార్థినుల రక్షణకు అండగా ఉంటుందని ధీమా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అజయ్ భార్గవ్, పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌పై ఆరోపణల్లో వాస్తవం లేదు

**- అంకిరెడ్డిగూడెంలో సీసీ రోడ్డు పనుల పరిశీలన- డీఎల్పీఓ ప్రతాప్ నాయక్ స్పష్టీకరణ**



**చౌటుప్పల్, జూలై 16 (ప్రజాజ్యోతి):** చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం సర్పంచ్ సుర్వి మల్లేష్‌గౌడ్‌పై వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదని డీఎల్పీఓ ప్రతాప్ నాయక్ స్పష్టం చేశారు. గ్రీవెన్స్ డేలో అందిన ఫిర్యాదు మేరకు బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో సమావేశం నిర్వహించి ఫిర్యాదుపై విచారణ చేపట్టారు. అనంతరం దివీస్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో రూ.98 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు, అండర్‌డ్రైనేజ్ పనులను పరిశీలించారు. విచారణలో సర్పంచ్‌పై చేసిన ఆరోపణలకు ఆధారాలు లేవని డీఎల్పీఓ పేర్కొన్నారు. రహదారి నిర్మాణానికి ఆటంకాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 20 అడుగుల వెడల్పుతో చేపడుతున్న రహదారి పనులకు సహకరించాలని గ్రామస్థులను కోరారు. రహదారి పరిధిలో ఆక్రమణలు ఉంటే గ్రామపంచాయతీ రికార్డుల ప్రకారం కొలతలు నిర్ధారించి సంబంధిత వారికి నోటీసులు జారీ చేసి తొలగిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుర్వి మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ, 20 అడుగుల ప్రధాన రహదారితో పాటు ఇరువైపులా మిగిలిన స్థలాల్లో గ్రామపంచాయతీ నిధులతో రోడ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. గ్రామాభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# పెండింగ్ లో మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు

**- అడిషనల్ కలెక్టర్ హరిసింగ్ కు వినతి పత్రం- పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి**

**- కార్మికుల డిమాండ్**



**నూతనకల్, జూలై 16 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని చిల్పకుంట్ల 20 ఎం ఎల్ డి మిషన్ భగీరథ ప్లాంట్ లో పనిచేస్తున్న వర్కర్లకు గత ఏడు నెలల నుండి వేతనాలు చెల్లించకుండా ఏజెన్సీ వారు ఆర్థిక ఇబ్బందులకు గురి చేయడాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో గురువారం ఆ ప్లాంట్ గేట్ ముందు ధర్నా నిర్వహించారు. వర్కర్ ఆధార్ వెరిఫికేషన్ కి విచ్చేసిన ఎడిషనల్ జిల్లా కలెక్టర్ హరి సింగ్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఆ యూనియన్ అధ్యక్షులు ఎల్ రమేష్ లు మాట్లాడుతూ ధర్నాలు చేయకుండా ఏజెన్సీ వాళ్ళు వేతనాలు చెల్లించకపోవడం అభ్యంతరకరంగా ఉందని, కనీస వేతన చెల్లింపు చట్టం ప్రకారం వేతనాలు ఇవ్వకుండా చట్ట విరుద్ధంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో పిల్లల చదువుల కోసం డబ్బులు లేక వర్కర్లు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగాయని, నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, అయినా పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తక్షణమే వేతనాలను 30 వేల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బత్తుల హరికృష్ణ, గోపాల్, రామకృష్ణ, సత్యనారాయణ, శ్రీకాంత్, సైదులు, కూసు ఉప్పలయ్య, శేఖర్, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి సంకీర్త్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**శంషాబాద్ ఎయిర్‌పోర్టులో శాలువాతో సత్కరించిన మున్సిపల్ వైస్ చైర్మన్ వినయ్ కుమార్**



**చౌటుప్పల్, జూలై 16 ( ప్రజా జ్యోతి ):** మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనయుడు, సుశీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ఎండీ కోమటిరెడ్డి సంకీర్త్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని చౌటుప్పల్ పురపాలక సంఘం వైస్ చైర్మన్ శ్రీ గోశిక వినయ్ కుమార్ గురువారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంకీర్త్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు అబ్బనబోయిన రాము యాదవ్, లెంకలపల్లి ఉప సర్పంచ్ మెతరి శంకర్, కాంగ్రెస్ నాయకులు దాడి యశ్వంత్ రెడ్డి, పున్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**-ఎస్సై హనుమాన్ నాయక్**




**హుజూర్ నగర్ జూలై 16 (ప్రజా జ్యోతి):** యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని హుజూర్ నగర్ 2 ఎస్సై హనుమాన్ నాయక్ కోరారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడాలనే లక్ష్యంతో హుజూర్‌నగర్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై హనుమాన్ నాయక్ మాట్లాడుతూ, నేటి యువతే దేశ భవిష్యత్తు అని, విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను అలవర్చుకోవాలని సూచించారు. సరదా కోసం చేసుకునే వ్యసనాలు జీవితాలను నాశనం చేస్తాయని హెచ్చరిస్తూ, డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాలకు అలవాటుపడితే శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు కఠిన చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. కళాశాల పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం అందించిన వారి వివరాలు పూర్తి గోప్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి విద్యార్థి సమాజ మార్పులో భాగస్వామి కావాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో పోలీసులకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సేన కవితమ్మ ను కలిసిన కృష్ణవేణి

**నూతనకల్, జూలై 16 (ప్రజా జ్యోతి):**



తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ను హైదరాబాదులోని వారి నివాసంలో తుంగతుర్తి నియోజవర్గం ఇంచార్జిగా నియమితులైన సూరారపు కృష్ణవేణి గురువారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా తుంగతుర్తి నియోజవర్గంలో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి దృఢ సంకల్పంతో కృషి చేయాలని పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత వారికి సూచించినట్లు కృష్ణవేణి తెలిపారు.

## హైదరాబాదులో అమరజ్యోతి ప్రాంగణంలో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**ఉద్యమకారుల జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ రెడ్డి.**

**బయ్యారం,జులై 16. ప్రజాజ్యోతి**

డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఫోరం కృషి ఫలితమే కమిటీ ఏర్పాటు జరిగిందని,ఇలాగే కమిటీని కాలయాపన చేస్తే చూస్తూ ఊరుకోబోమని మరో ఉద్యమానికి ఉద్యమకారులంతా సిద్ధం అవుతామని ఉద్యమకారుల జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.నేడు హైదరాబాదులోని సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న అమర జ్యోతి ప్రాంగణానికి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్ జిల్లా నుండి ఉద్యమకారులంతా బయలుదేరాలని ఉద్యమకారులకు పిలుపునిచ్చారు.తెలంగాణ ఉద్యమకారుల మనోభావాలకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా చూస్తూ ఊరుకోమని,కమిటీల పేరుతో ఆలయాపన చేస్తే మరో ఉద్యమానికి సిద్ధంగా మహబూబాబాద్ ఉద్యమకారులు సిద్ధంగా ఉండాలని శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.

## కేంద్ర సంక్షేమ పథకాలు ప్రజలోకి తీసుకెళ్ళాలి

**బిజెపి రాష్ట్ర కార్యదర్శి నెమ్మరుకొమ్ముల గౌతంరా వు**




**నెల్లికుదురు, జులై 16,(ప్రజా జ్యోతి):**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలోకి తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నెమరు గోమ్ము ల గౌతమ్ రావు సూచించారు. గురువారం మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల జేంద్రంలోని అమూల్య గార్డెన్ లో జిల్లా అధ్యక్షులు వల్లబు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం గావించారు. ఈ కార్యక్రమానికి తొలుత దీపప్రజ్వలన చేసిన పార్టీ పథకాన్ని ఆవిష్కరించా రు.అనంతరం జిల్లాపరిధి లోని 16మండలాల పార్టీ అధ్యక్షులతో ఆయా మండలాల సంస్థాగత పరిస్థితులు పార్టీ విస్తర ణపై చర్చించారు.సమా వేశంలో పార్టీ నాయకులు సింగారపుసతీష్,వద్దిరాజు రామచందర్ రావు, పొదిల నర్సింహా రెడ్డి, చిలుపూరి వెంకన్న, గద్దం అశోక్, నల్లాని పాపా రావు, లింగాల సుధీర్ రెడ్డి, ఇందు భారతి, మందన్ లాల్ తదితరులు వివిధ రాజకీయ తీర్మానా లను ప్రవేశ పెట్టగా వాటిపై చర్చించి ఆమోదించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హుల కు అందేలా కృషి చేయా లని సూచించారు.ఈ సందర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతులకు పంట బీమా కోసం పీఎం ఫసల్ బీమా యోజన,గృహాల కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఆరోగ్య రక్షణ కోసం ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలను తీసుకొచ్చిందన్నారు అయితే ఈ పథకాలు అమలు చేస్తే మోడీకి ప్రజాదరణ పెరుగు తుందని గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పథకాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించడం జరిగిందని ఆరోపించారు. అవినీతి బంధుప్రీతి రాజకీయాలకు పాల్పడుతున్న బిఆర్ఎస్,కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీలకు తగిన బుద్ధి గుణపాఠం చెప్తారని అన్నారు. టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ అధికారంలో ఉన్న సమయంలో మౌనం పాటించి ఇప్పుడు విమర్శలు చేయడం ఆశ్చర్యకరమన్నారు. సమావేశంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్ మాట్లాడుతూ గిరిజన విశ్వ విద్యాలయ ఏర్పాటు తాజాగా 531 కోట్లతో మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని గుర్తు చేశారు. డోర్నకల్ నియోజకవర్గం బిజెపి విజయ దుందుభి మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమా వేశంలో రాష్ట్ర జిల్లా మండల స్థాయి నాయకులు మదన్ లాల్,కళ్యాణ్ నాయక్,మహేష్ గౌడ్ చందు రాజ్ కుమార్, హిందూభారతి, డాక్టర్ అశోక్, మనిచందన రాసయాకిరెడ్డి, సురేష్ నాయక్, ముస్తఫా, దుంపల సందీప్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టపల్లి క్షేత్ర అభివృద్ధికి రూ.13 కోట్లు

**-మంత్రి ఉత్తమ్ చొరవతో దేవాలయ అభివృద్ధికి పెద్ద పీట**

**-మట్టపల్లి క్షేత్రాన్ని రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా చేయడమే లక్ష్యం**

**-నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**





**హైదరాబాద్, జూలై 16 (ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లి మండలం మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహాస్వామి దేవస్థానం పరిసరాల్లో పర్యాటక అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం రూ.13 కోట్ల పరిపాలనా అనుమతి మంజూరు చేసింది. దేవాలయ పరిసరాల్లో పర్యాటక సౌకర్యాల కల్పనతో పాటు బోటింగ్ కార్యకలాపాల అభివృద్ధికి ఈ నిధులు వినియోగించనున్నారు.ఈ నిధుల మంజూరులో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు సమాచారం. మట్టపల్లి క్షేత్రాన్ని రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఆయన పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పలుమార్లు చర్చించి ప్రతిపాదనకు ఆమోదం లభించేలా కృషి చేసినట్లు తెలిసింది.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి మేరకు తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు క్షేత్రాన్ని పరిశీలించి రూ.13 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి ప్రతిపాదనలు రూపొందించారు. వాటిని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతి జారీ చేసింది.ఈ నిధులతో ఆధునిక పర్యాటక వసతులు, భక్తులకు అవసరమైన సౌకర్యాలు, బోటింగ్ కార్యకలాపాల అభివృద్ధి, పర్యాటక మౌలిక వసతుల విస్తరణ చేపట్టనున్నారు. దీంతో రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు హుజూర్‌నగర్ ప్రాంతంలో పర్యాటక రంగానికి ఊతం లభించనుందని అధికారులు భావిస్తున్నారు.ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమాన ప్రాధాన్యం కల్పిస్తూ ఆధ్యాత్మిక, పర్యాటక, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.మట్టపల్లి క్షేత్ర అభివృద్ధికి పరిపాలనా అనుమతి లభించడంపై స్థానికులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయంతో మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం తెలంగాణలో ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

## మారక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి- ఎస్సై నాగరాజు

**నూతనకల్ జూలై,16 (ప్రజాజ్యోతి):**

సమాజానికి పీడకలగా మారిన మాదకద్రవ్యాల (డ్రగ్స్) మహమ్మారికి యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్ఐ నాగరాజు పిలుపునిచ్చారు.గురువారం మండల కేంద్రంలోని విజయ మేరీ పాఠశాల విద్యార్థులకు పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ డ్రగ్స్ అలవాటు వల్ల వ్యక్తిగత జీవితాలతో పాటు వారి కుటుంబాలు, సమాజం ఏ విధంగా సర్వనాశనమవుతాయో విద్యార్థులకు సమగ్రంగా వివరించారు.క్షణికానందం కోసం మాదకద్రవ్యాల వైపు ఆకర్షితులై బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని హితవు పలికారు.విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని,వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధ పెట్టాలని సూచించారు.ప్రతి విద్యార్థి డ్రగ్స్ వాడకానికి వ్యతిరేకంగా పోరాడాలని,తమ స్నేహితుల్లో,చుట్టుపక్కల వారిలో కూడా దీనిపై విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. గ్రామంలో లేదా పాఠశాల పరిసరాల్లో ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, విక్రయాలు జరిపినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## భరత్ చంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన, మండలం కాంగ్రెస్ నాయకులు

**బయ్యారం,,జులై 16 ప్రజా జ్యోతి**

మహబూబాబాద్ జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు భరత్ చంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భరత్ చంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి,ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని కొనియాడారు. ఆయనకు మంచి ఆరోగ్యం,



ఆయురారోగ్యాలు,దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షిస్తూ ప్రజా సేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలకంటి సీతారాం రెడ్డి, సర్పంచ్ ప్రవీణ్ నాయక్,సొసైటీ డైరెక్టర్స్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,చాగర్లమూడి భాస్కర్,కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.